జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 19-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 314 పేజీలు: 4 వెల: రూ.7



# భక్తి శ్రద్ధలతో.. గుడ్ ఫ్రైడే

* చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు * క్రీస్తు సందేశం వినిపించిన ఫాదర్లు * కిటకిటలాడిన చర్చీలు * ఆకట్టుకున్న ప్రదర్శనలు * జిల్లావ్యాప్తంగా గుడ్‌ఫ్రైడే

**శ్రీకాకుళం, ఏప్రిల్ 18(వార్త):** జిల్లావ్యాప్తంగా శుక్రవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడేను నిర్వహించారు. ఉదయాన్నే చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఫాదర్లు బైబిల్‌ను చదివి క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఏసు మార్గమే.. మానవాళికి జీవనమార్గం కావాలని సూచించారు. అందరూ సుఖసంతోషాలు, శాంతి కోసమే ఏసు ప్రాణత్యాగం చేశారన్నారు. శ్రీకాకుళం నగరంలోని చిన్నబజార్ తెలుగు బాప్టిస్ట్, టౌన్‌హాల్, ఆర్‌సీఎం లయోలా, ఉమెన్స్ కాలేజీ రోడ్‌లోని ఆరాధన కేంద్రం, తదితర చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ భక్తులు.. శిలువ మార్గంలో ఏసుక్రీస్తు పడిన శ్రమల పాట్లును వివిధ వేషధారణలతో కళ్లకు కట్టి నట్టు చూపించారు. శిలువను మోస్తూ ఏసు ప్రభువు, ఇతర వేషధారణలతో ఊరేగింపు నిర్వహించారు. ఏసు ప్రభువు మన కోసమే జన్మించారని, మనందరి కోసం ప్రాణత్యాగం చేశారని, ఆయన రక్తం మనలను శుద్ధి చేస్తుందని తెలిపారు.





# ఆదుకుంటాం.. అధైర్యపడొద్దు



* కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు * మస్కట్‌లో చిక్కుకున్నవారితో మాట్లాడిన మంత్రి

**శ్రీకాకుళం, ఏప్రిల్ 18 (వార్త):** శ్రీకాకుళం జిల్లా నుండి ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన కార్మికుల సమస్యపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. మస్కట్‌లో నసీవమ్ ఎల్ సలామ్ కంపెనీ చేత పని లేకుండా, జీత భత్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తొమ్మిది మంది తెలుగు కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం కార్యాలయం నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడి అక్కడి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. కార్మికులు తమ సమస్యలను కేంద్ర మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని త్వరితగతిన స్వదేశానికి సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే కార్మికుల కుటుంబాలు ఏమాత్రం అధైర్య పడొద్దని, ప్రభుత్వం తరపున కార్మికులకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.


మస్కట్‌లో చిక్కుకున్నాం..
ఆదుకోండి!

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**ఆమదాలవలస, ఏప్రిల్ 18(వార్త):** నిరుద్యోగ గ్రామీణ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించినట్టు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయము నుంచి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.

ఈ శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం, యూనిఫామ్ ఉచితంగా అందించడం జరుగు తుందన్నారు. శిక్షణ కోసం సీడప్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# అభివృద్ధిని చేతల్లో చూపిస్తాం

**-భద్రమ్మ కోనేరుకు రూ. 28 లక్షల కాంపౌండ్ వాల్ -శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శిరీష**



**పలాస, ఏప్రిల్ 18(వార్త):** కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాంని పలస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పలాస లోని భద్రమ్మ కోనేరు నకు రూ. 28.00 లక్షలు అంచనా విలువగల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించ తలపెట్టిన కాంపౌండ్ వాల్ నకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పలాస మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధిశగా పరుగులు పడుతుందని అన్నారు. మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని, పలాస మున్సిపాలిటీ ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు. అభివృద్ధి పనులు జాప్యం జరిగిన, నాణ్యత లోపించిన తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు, ఏపీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్పర్సన్ వజ్జ బాబురావు, పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేనా రామారావు, స్థానిక కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, టిడిపి నాయకులు లోడగల కామేశ్వరరావు, సప్ప నవీన్, టంకాల రవిశంకర్ గుప్తా, నరేంద్ర కుమార్, గాలి కృష్ణారావు, టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రామ్మోహనాయుడును వరించిన అవార్డు

**-ఖండాంతరాలకు వ్యాపించిన సిక్కోలు ఖ్యాతి**

**-వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రకటించిన యంగ్ గ్లోబల్ లీడర్స్ జాబితాలో చోటు**

**-హర్షం వ్యక్తం చేసిన టీడీపీ రాష్ట్ర నాయకుడు విభూతి సూరిబాబు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 18(వార్త):** వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రకటించిన యంగ్ గ్లోబల్ లీడర్స్ జాబితా లో శ్రీకాకుళం ఎంపి , కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహననాయుడికి చోటు దక్కడంపై టీడీపీ నాయకులు 31 డివిజన్ ఇన్చార్జ్ విభూతి సూరిబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు 50దేశాల్లోని 116 మంది ప్రముఖులను ఎంపిక చేస్తే అందులో మన ఎంపి ఉండడం సిక్కోలు జిల్లాకు గర్వకారణమని అన్నారు.చిన్న వయస్సులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని, మరింతగా వృద్ధిలోకి రావాలని, ఈ జిల్లా అభివృద్ధి కి చిరునామా గా మారాలని, ఆ దిశగా కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు కృషి చేస్తారని ఆశాభావంను వ్యక్తం చేస్తూ అందుకు సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే శంకర్లు, మిగత సభ్యులంతా సహకారం అందిస్తారని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# రోడ్డు వేశారు.. బెర్మలు మరిచారు..!

**-తరచూ ప్రమాదాల బారిన పడుతున్న వాహన చోదకులు**

**గార, ఏప్రిల్ 18(వార్త):** వమరవల్లి పంచాయతీ హుకుంపేట గ్రామానికి ఇటీవల కూటమి పార్టీ అధికారం నకు వచ్చిన పిమ్మట పల్లెపండగ కార్యక్రమలో భాగంగా



సుమారుగా 65లక్షల రూపాయిల నిధులతో 1230మీటరుల పొడవు 12అడుగులు వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మించారు. ఐతే అంతవరకు బాగానే ఉన్నప్పటికి ఈ రోడ్డు నిర్మాణం చేసి సుమారుగా 4నెలలు కావస్తుంది. ఇప్పటికి సంబంధిత రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ తో బెర్మలు నిర్మాణం చెయ్యకపోవటం తో ఆ రోడ్డుగుండా ప్రయాణం చేస్తున్న వాహన చోదకులు ప్రమాదాలు బారిన పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో వాహనదారులు గుర్తించుకోలేక ఒకవైపుకు రావడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల సంబంధిత గ్రామానికి చెందిన వ్యక్తి ఈ రోడ్డు గుండా ప్రయాణం చేస్తూ ప్రమాదానికి గురై వెన్నుపూస దెబ్బతినడం తో వైద్యానికి లక్షల రూపాయిలు ఖర్చు చేసినప్పటికి ఆరోగ్యం కుదుటపడక మంచాన బారిన పడ్డాడు. ఇంటి పెద్దదిక్కు అనారోగ్యం పాలుకావడంతో ఆ కుటుంబ రోధన వర్ణతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుత్తేదారితో రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ బెర్మలు నిర్మాణం చేసి వాహనాధారులు ప్రయాణించేందుకు అనుకూలంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవలిసినదిగా సంబంధిత గ్రామస్థులు కోరుతున్నారు.



## దాసరి రాజు కృషితోనే రైల్వే బ్రిడ్జిల మంజూరు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 18(వార్త):** జనసేన నాయకులు దాసరి రాజు కృషి వల్లే రైల్వే అండర్ పాసేజి లు ,ఓవర్ బ్రిడ్జి లు మంజూరు అయ్యావని ఆటో, లారీ యూనియన్ ప్రతినిధులు అన్నారు. రత్తకన్న ఎల్ సి గేటు వద్ద దాసరి రాజు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు బడే మోహన్ రెడ్డి, లారీ యూనియన్ అధ్యక్షుడు పాతిర్ల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**ఆమదాలవలస, ఏప్రిల్ 18(వార్త):** యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను ఇచ్చేందుకు సంకల్పించిందని అర్హులైన వారు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పియుసి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే రవికుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రుణాల కోసం ఓబి ఎంఎంఎస్ ఆన్లైన్లోనూ దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఎస్సీ కుల యువతీ యువకులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రకటనలో తెలిపారు.

## ఆయన నేత్రాలు సజీవం



**శ్రీకాకుళం, ఏప్రిల్ 18(వార్త):** శ్రీకాకుళం జిల్లా బలగ సాయినగర్ కాలనీకి చెందిన కె.కామేశ్వరరావు (92) శుక్రవారం మృతి చెందారు. దీంతో ఆయన నేత్రాలను దానం చేయాలని కుమారుడు సూర్యనారాయణ మూర్తి, నిర్ణయించు కున్నారు. ఈ విషయాన్ని రెడ్క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకి తెలియజేసారు. దీంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి సుజాత , నంది ఉమాశంకర్ ఆయన కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి. ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. ఆయన మృతికి సంతాపం తెలి యజేస్తూ దాత కుటుంబసభ్యులను రెడ్క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ మల్లేశ్వరరావు, ట్రెజరర్ దుర్గాశ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన, చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగు తుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలని అన్నారు. నేత్రదానం చేయాలనుకునే వాళ్లు 7842699321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు





**మెళియాపుట్టి, ఏప్రిల్ 18 (వార్త):** వర్షానికి రోడ్డు పైనున్న మట్టి జాం డంతో ద్విచక్ర వాహనంపైనుంచి పడి మహిళకు గాయాలయ్యాయి. మారడ కోట గ్రామానికి చెందిన బార్నాన లక్ష్మీమ్మ అనే మహిళా ద్విచక్రవాహనంపై శుక్రవారం నాడు జాడుపల్లి నుంచి మారడికోట గ్రామానికి వెళుతుండగా అచ్చానాపురం గ్రామ సమీపంలో రోడ్డుకు అనుసరించి మట్టి వేయటంతో శుక్రవారం నాడు కురిసిన వర్షానికి మట్టి కరిగి ఆ మార్గంలో వెళ్తున్న ద్విచక్ర వాహనం జారిపోవ టంతో లక్ష్మమ్మ నడుముకు గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయాలైన లక్ష్మమ్మను 108 వాహనం పై టెక్కలి జిల్లా అసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## మెళియాపుట్టి పంచాయతీ కార్యదర్శిగా కిశోర్ బాధ్యతల స్వీకరణ

**మెళియాపుట్టి, ఏప్రిల్ 18 (వార్త):** మెళియాపుట్టి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కిశోర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. పాతపట్నం మేజర్ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తు పదోన్నతి పై గ్రేడ్ -3 కార్యదర్శిగా మెళియాపుట్టి పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పంచాయతీ ఇంచార్జి కార్యదర్శుగా చింతల అప్పారావు అదనపు బాధ్యతలు చూస్తున్న నేపథ్యంలో గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శిగా కిశోర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనను డిజిటల్ అసిస్టెంట్ యుగంధర్, వెల్ఫేర్ అసిస్టెంట్ దిలీప్, మహిళా పోలీసు భారతి, ఏఎన్ఎం సుజాత తదితరులు అభినందించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి



**సరుబుజ్జిలి, ఏప్రిల్ 18(వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసిన ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులపై అవగాహన కలిగి ఉంటారని అందుకు నాణ్యమైన విద్య కావాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు కు చేర్పించాలిని కాకితాపల్లి హైస్కూ విద్య కమిటీ చైర్మన్. అరసవల్లి సన్యాసి రావు తల్లినదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా భోజనం, దుస్తులు పుస్తకాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగుపడాలంటే ఉపాధ్యాయులు ఉద్యోగులు కావాలంటే పిల్లలు ఉజ్వల భవిష్యత్తు మెరుపడాటానికి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల. గత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు అనేక రంగాల్లో ఉన్నతమైన స్థానం లో ఉన్నారని, దీనిని అవగాహన చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు.



## సత్యసాయి గ్రామ సేవ కిట్స్ పంపిణీ

**ఆమదాలవలస, ఏప్రిల్ 18(వార్త):** భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆమదాలవలస జోన్ ఆధ్వర్యంలో శుక్రవారం సత్యసాయి సేవా భక్తులకు సత్యసాయి సహస్ర గ్రామ సేవా మహా యజ్ఞం సందర్భంగా భక్తులకు గ్రామ సేవ కిట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని సత్య సాయి సేవా సమితి జోనల్ కన్వీనర్ మునగవలస రవీంద్రబాబు తెలిపారు. ఈ కిట్లను సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. తాలూకా శిష్టకరణాల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆమదాలవలస పట్టణం పరిధి రైల్వే స్టేషన్ కారు స్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాటసారిల దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బి వి ఎస్ ఎన్ మూర్తి బలివాడ శంకరరావు సదా శివుని వెంకటేశ్వరరావు కరకవలస ప్రహ్లాద రావు యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**పలాస, ఏప్రిల్ 18 (వార్త) :** పలాస లేబర్ కాలనీలో ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య కు పాల్పడిన ఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. లేబర్ కాలనీ లోని తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని కొవ్విరి సాయి కుమార్ (21) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. విగతజీవి వేలాడు తున్న సాయి కుమార్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ పోలీసులు ఆస్పత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. తీవ్రమైన కడుపునొప్పి తాళలేక సాయి బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు తెలుస్తోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మార్చురీ గదికి తరలించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదుతోకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ వెల్లడించారు.

## బాలరాజుని పరామర్శించిన
## యూటీఎఫ్ నాయకులు

**పలాస, ఏప్రిల్ 18(వార్త) :** రైతు సంఘం సీనియర్ నాయకులు, సిపిఎం సీనియర్ సభ్యులు కవిటి బాలరాజుని పరామర్శించిన సిపిఎం నాయకులు బమ్మిడి ఆనందరావు, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి మోహన రావు, సిఐటియు పూర్వ జిల్లా అధ్యక్షులు ఆర్. సురేష్ బాబు, మహిళా సంఘం నాయకురాలు బమ్మిడి సుగుణవతి. ఆయన స్వగ్రామం ప్రతాప విశ్వనాథపురంలోని స్వంత ఇంట్లో ఉంటున్నారు. నరాల సంబంధిత అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. పరామర్శకు వెళ్లిన మాతో ఆయన ఉద్యమ జ్ఞాపకాలు పంచుకున్నారు. 1962,63 లలో పైల వాసుదేవరావు, బమ్మిడి శ్రీరాములు గార్ల ప్రభావంతో స్కూల్ విద్యార్థి దశలోనే వామపక్ష రాజకీయాల వైపు ఆకర్షించబడినట్లు చెప్పారు. యువజన సంఘంలో పనిచేస్తూ 1983లో సిపిఎం సభ్యత్వం తీసుకుని తర్వాత కాలమంతా రైతు సంఘంలో పనిచేసినట్లు చెప్పారు. నందిగాం, వజ్రపు కొత్తూరు మండలాలో ప్రజా సంఘాలు, పార్టీ నిర్మాణం కొరకు పనిచేస్తున్న కార్యకర్తలందరికీ సహకరించిన విషయాలు గుర్తు చేసుకున్నారు. బొడ్డేపల్లి మోహన రావు ఉపాధ్యాయులను యుటిఎఫ్ కింద సంఘటిత పరచటానికి తిరుగుతూ అర్థరాత్రి వేళలో ఆకలితో వస్తే అప్పటికప్పుడు చోడిపిండి అట్లు వేసి పెట్టిన విషయం జ్ఞాపకం చేసుకున్నారు. ఉద్యమ సహచరులతో ఇంకా అనేక సంఘటనలు చెప్పాలని ఆయనకు తపనగా ఉన్నా నోటి నరాలు సహకరించక పోవటంతో బాధపడ్డారు. భార్య శకుంతల, పెద్దకుమారుడు శంకర్ ఆయనకు సేవ చేస్తున్నారు. మరో ఇద్దరు కుమారులు ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు. ఆయనకు త్వరగా స్వస్థత చేకూరాలని కోరుకుంటున్నాము.



# పలాసలో భారీ వర్షం.. ప్రజల ఇక్కట్లు



**పలాస, ఏప్రిల్ 18(వార్త) :** పలాసలో సోమవారం మధ్యాహ్నం ఓ మోస్తరు నుంచి కుండపోతగా కురిసిన వర్షంతో ప్రజలు ఇక్కట్లు పడ్డారు. అకాల వర్షంతో పట్టవాసులకు ఊరట నిచ్చింది. గత రెండు నెలలుగా భానుడి ప్రతాపానికి ఎండలు భగభగమని మండిపోవడంతో ప్రజలు విలవిలలాడారు. వీటికి తోడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మండుటెండలు, వడగాల్పులతో పట్టణ ప్రజలు బెంబేలెత్తి పోయారు. మండుతున్న ఎండలకు గొంతులు ఎండి పోవడం, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఓ మోస్తరు నుంచి జోరుగా ఈదురుగాలులతో కూడిన వానలు పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి పలాస – కాశీబుగ్గ జంట పట్టణ వాసులకు ఉపశమనం కలిగించింది. పలాస, కాశీబుగ్గ , పద్మనాభ పురం, జయరామ చంద్ర పురం, కోసంగిపురం, పెంట వీధి, సాయికాలనీ , పాత బస్టాండ్, రైల్వే కాలనీలతో పాటు వజ్రపుకొత్తూరు మండలంలోని ధర్మపురం, పోతయ్య పేట, అక్కుపల్లి, డోకులపాడులలో వర్షం దించి కొట్టింది. అకాల వర్షాలు వేసవి దుక్కులు దున్నే రైతన్నలకు మేలు చేస్తాయని అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. వర్షంతో జీడి పిక్కలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్దిసేపు కురిసిన వర్షానికి గాలులు తోడవడంతో మామిడి రైతులు నష్టపోయారు. పట్టణంలో పలు ప్రాంతాల్లోని కాలువలు నిండిపోయి చెరువుల తలపించాయి. పలాస మున్సిపాలిటీలో వర్షం పడితే కాలువలపై మురుగు నీరు ప్రవహిస్తుందని పట్టణ ప్రజలు అంటున్నారు.

# బెల్లుపడాలో నేటి నుంచి యజ్ఞం

**-బాహుదా జలాలతో వైభవంగా శోభా యాత్ర**



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 18(వార్త):** బెల్లుపడా గ్రామంలో శ్రీరామ తారక మహామంత్ర సహిత పంచకుండాత్మక యజ్ఞం శనివారం నుండి ఐదు రోజులపాటు నిర్వహించనున్నారు. ఈ నెల 24 వరకు నిర్వహించనున్న హరే రామ హరే కృష్ణ యజ్ఞం నిమిత్తం శుక్రవారం సాయంత్రం శోభాయాత్ర నిర్వహించారు. గ్రామస్తులంతా మహిళలు కలశాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. బెల్లు పడా, కార్జి వీధి మీదిగా మెయిన్ రోడ్ నుండి బాహుదానది వరకు కోలాటం సాంస్కృతిక నృత్యాలుతో యాత్ర సాగింది .నది నుండి పవిత్ర జలాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఇంటిముందు పూర్ణ కళాశాలతో కలిశస్తాపన చేశారు. శనివారం ఉదయం యజ్ఞం కోసం అగ్నిస్థాపన నిర్వహించనున్నారు .ఈ నెల 22న త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి యజ్ఞానికి హాజరవుతున్నారు. 19 భజన గోష్టిబృందాలతో 24 గంటల అష్ట ప్రహరీ నామ సంకీర్తన నిర్వహించనున్నారు. జ్యోతి మహరాజ్ ఆధ్వర్యంలో నామ యజ్ఞం ,మందస వాసుదేవ పెరుమాళ్ దేవాలయం ప్రధాన అర్చకులు గోపి నంబాల దాసు కూర్మాచార్యులచే యజ్ఞ హెూమం నిర్వహిస్తున్నారు .ప్రతిరోజు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తారు.





# 4 నుంచి టీ-20 క్రికెట్ టోర్నమెంట్



**ఆమదాలవలస, ఏప్రిల్ 18(వార్త):** ఆమదాలవలస ప్రభుత్వ పాఠశాల మైదానంలో టీ –20 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్, ఎమ్మెల్యే కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సీఎంసీసీ క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ (తంబి) తెలిపారు. శుక్రవారం క్రికెట్ ప్రాంగణం వద్ద సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ టోర్నమెంట్ ను ఈ ఈనెల 24వ తేదీ నుంచి మే నెల 25వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించడం జరుగు తుంద`న్నారు. ఏప్రిల్ 22న క్రికెట్ టీములను లాటరీ ద్వారా పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. 22 న మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ఆసక్తి కల టీములు వారి ఎంట్రీని నమోదు చేసుకోవాలని పిలు పునిచ్చారు. ఇప్పటివరకు 15 టీంలు వచ్చాయని చెప్పారు. ఈ పోటీలను నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చురుగ్గా నిర్వహిస్తున్నారు. పోటీలు నిర్వహణ ఉదయం 9 నుంచి ప్రారంభించి మ్యాచ్ పూర్తయ్యేంత వరకు జరుగుతాయని తెలియజేశారు. టి20 నాకౌట్ మ్యాచ్లుగా పాల్గొన్న టీంలు గుర్తించాలని తెలిపారు. ఆంధ్ర క్రికెట్ ఆధ్వర్యంలో జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ఎంపైర్లు ఇక్కడ న్యాయ నిర్ణయతలుగా వ్యవహరిస్తారు అని వివరించారు. క్రీడాకారులు ఆడుకునేందుకు వీలుగా మైదానాన్ని, పిచ్‌ను చదును చేసినట్లు, క్రీడా కారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి పోటీలను ప్రతీ ఏడాది నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. జిల్లా స్థాయి టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే రవికుమార్ ప్రారంభించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎన్. ఈశ్వంర రావు, గంధం గిరి, బలివాడ శ్రీను, ఎస్.సురేష్ , మెట్ట నాగు, కాత్ర సుధా, బి.రమేష్ పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణపై చిత్రలేఖన పోటీలు

**శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 18 (వార్త):** జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణపై అవగాహన కల్పిం చేందుకు చిత్రలేఖన పోటీలు మండల స్థాయి విజేతలకు జిల్లా స్థాయిలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. ఈ పోటీలలో సింహాద్రి హాసిని జెడ్పీహెచ్ఎస్ (బోరగాం, కంచిలి మండలం) ఎన్.నవ్యశ్రీ, జెడ్పీహెచ్ఎస్ (కోటబొమ్మాళి), ఆర్ స్నేహ జెడ్పీహెచ్ఎస్ (రెంటికోట) వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతి ప్రదానోత్స వం, తాబేళ్లను సముద్రంలో విడిచే కార్యక్రమం శనివారం నిర్వహి స్తామని అధికారులు వెల్లడించారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశంపై కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుం దన్నారు.

# బీచ్ ఫెస్టివల్‌కు.. సిద్ధం



- బారువా తీరంలో ఒలివ్ రిడ్లీ తాబేళ్ల సంబరం
- పర్యావరణ పరిరక్షణకు స్ఫూర్తినిచ్చే వేడుక
- బీచ్ ఫెస్టివల్‌కు విస్తృత ఏర్పాట్లు
- నేడు తాబేళ్లను సముద్రంలోకి
- తాబేళ్ల సంరక్షణపై అటవీ శాఖ ప్రదర్శన
- తీరాన్ని శుభ్రంగా ఉంచేందుకే ప్రత్యేక కార్యక్రమం
- ఉత్సాహంగా బీచ్ వాలీబాల్ పోటీలు
- అలరించనున్న స్కూబా డైవింగ్ ప్రదర్శన
- ముఖ్యఅతిథులుగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు



**శ్రీకాకుళం/సోంపేట, ఏప్రిల్ 18 (వార్త):** శ్రీకాకుళం జిల్లాలోని సోంపేటలో సుందరమైన బారువా తీరంలో శనివారం ఒక అద్భుతమైన వేడుకకు వేదిక కానుంది. శనివారం ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవం ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ కార్యకర్తలకు ఒక ప్రత్యేక అనుభూతిని పంచనుంది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఫ్రం షోర్ టు సీ – ఏ జర్నీ టు సెలెబ్రేట్ అనే స్ఫూర్తిదాయకమైన నినాదంతో ఈ ఉత్సవం జరగనుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో ప్రకృతి పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం, ముఖ్యంగా అంతరించిపోతున్న ఒలివ్ రిడ్లీ తాబేళ్ల ప్రాముఖ్యతను తెలియజేయడం. ఈ ఉత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, భావితరాలకు మనం అందించే స్వచ్ఛమైన ప్రకృతి కోసం చేసే ప్రయత్నంలో ఒక ముఖ్యమైన అడుగు. ఉత్సవ కార్యక్రమాలు ఉదయం నుంచే సందడిగా మొదలు కానున్నాయి. ముఖ్యంగా, ఒలివ్ రిడ్లీ తాబేళ్ల పిల్లలను స్వయంగా సముద్రంలోకి విడిచే అపురూపమైన దృశ్యాన్ని తిలకించే అవకాశం అంద రికీ లభించనుంది. ఈ చిన్నారి తాబేళ్లు తమ సుదీర్ఘ మైన సముద్ర ప్రయాణాన్ని ఎలా ప్రారంభిస్తాయో చూడటం ఒక మరపురాని అనుభవం. అంతే కాకుండా, తాబేళ్ల సంరక్షణ కోసం అటవీ శాఖ తీసు కుంటున్న చర్యలను వివరిస్తూ ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రదర్శన ద్వారా తాబేళ్ల జీవిత చక్రం, వాటికి ఎదురవుతున్న సవాళ్లు, వాటిని రక్షించడానికి మనం చేయగలిగే పనులు వంటి విషయాలను ప్రజలు తెలుసుకోవచ్చు. ఉత్సవంలో భాగంగా కొన్ని వినోదభరితమైన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. సంప్రదాయ పడవ పోటీలు స్థానిక మత్స్యకారుల నైపుణ్యాన్ని చాటనున్నాయి. బీచ్ వాలీబాల్ పోటీలు ఉత్సాహాన్ని నింపుతాయి. తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు, ఇందులో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనవచ్చు. ఈ ప్రత్యేక సందర్భంలో విచ్చేసిన ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించనున్నారు. అలాగే, సాహస క్రీడలను ఇష్టపడేవారి కోసం స్కూబా డైవింగ్ ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. ఇది బారువా తీరంలోని జలచరాల అందాలను పరిచయం చేస్తుంది. ఈ కార్యక్రమాలన్నీ ఉదయం ఐదు గంటలకు మొదలై ఉదయం తొమ్మిది గంటల వరకు కొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముందుచూపుతో ప్రారంభమైన ఈ ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవం, ప్రకృతిని ప్రేమించే ప్రతి ఒక్కరినీ కదిలిస్తుంది. ఆయన పర్యావరణ పరిరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యత ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. వారి కృషి ఫలితంగా బారువా తీరం ఒక పర్యావరణ పరిరక్షణా కేంద్రంగా గుర్తింపు పొందుతోంది.



# నారాయణలో వైద్య శిబిరం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 18(వార్త):** శ్రీకాకుళం నగరంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శుక్రవారం కేర్, హెచ్ఎస్జీ, ఎన్ఈవో ఆసుపత్రులు సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ఉచితంగా బీపీ, సుగర్, ఈసీజీ, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తమతమ ఆసుపత్రుల్లో వైద్యసేవలు పొందేందుకు వీలుగా రాయితీ కూపన్లు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు, సిబ్బంది ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే చదువుకోగలమని చెప్పారు. ఇటువంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నారాయణ విద్యాసంస్థల ఆర్ఐ రాంబాబు, ప్రిన్సిపాల్స్ భాస్కర్, సుబ్బారావులు ఆయా ఆసుపత్రుల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ హెచ్ఆర్ భరద్వాజ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.










Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546